# కానుక

ట్రైన్ దిగింది సునీత భుజానికి వేళాడుతున్న చిన్న బాగ్ సవరించుకుంటూ స్టేషన్ బయటకు వచ్చింది. దాదాపుగా పది సంవత్సరాల తర్వాత అతన్ని చూస్తుంది. అతనెలా వున్నాడో? ఎలా వుంటాడు? అందగాడు యింకా అందంగా తయారై వుంటాడు. ఏ కష్టాలు, యిబ్బందులు, వేదనలు వుండవుగాబట్టి ఆరోగ్యంగా వుండి వుంటాడు.

యిది వరకు పేదవాడు. ప్రైవేట్ కంపెనీలో చిన్న జాబ్ చేసుకునే వ్యక్తి. అప్పట్లో అతనికి మానసికంగా తోడు తను. అతని కష్టాలు తనని అనుకునేది. అతని సమస్యలు తనని అనుకునేది. తను గొప్పగా డబ్బున్న వ్యక్తి గాక పోయినా మంచి యిల్లు వుంది. నెలకు వెయ్యి రూపాయిలు అద్దెలు వచ్చేవి. తన జీతం మీద ఆధారపడిన తల్లి తప్ప మరెవ్వరూ లేరు. బాగానే డబ్బు మిగిలేది. తనని అడిగే వారు ఎవ్వరూ లేరు. తను పూర్తిగా స్వతంత్రురాలు. అందుకే అతనికి చాలా విషయాల్లో డబ్బు సహాయం చేసేది. అతను ఎన్నో కృతజ్ఞతలు తెలిపేవాడు.

"నాకు నీవు నీకు నేను. మనమధ్య కృతజ్ఞతలు ఏమిటి? నీ బాధ నాది. నీ సమస్య నాది. యింకేం ఆలోచించకు" స్నేహంగా ఎన్నో చెప్పేది. అతను గంటలకు గంటలు గడిపేవాడు తనతో.

అతనిపై చాలా బాధ్యతలు వున్నాయి. యింటికి పెద్ద కొడుకు. యిద్దరు చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేయాలి. యిద్దరు తమ్ముళ్ళ చదువులు వున్నాయి. అనారోగ్యంగా ఉన్న తండ్రికి నెల నెలా మెడికల్ బిల్ చాలా అవుతుంది. యివి చాలనన్నట్టు మేనత్త. భర్త చనిపోతే ఆవిడ ఆవిడ పాప బాధ్యత యితనిపైనే పడింది. డబ్బు పుష్కలంగా వుంటే సమస్యలు ఏమున్నాయి? అతనికి లేనిదే అది. చిన్న జీతంపై యింతమంది జీవితాలు ఆధారపడి వున్నాయి.

అప్పట్లో అతినికి ధైర్యం తను.

అతని ఊహల్లో తను.

అతని జీవితంలో తను.

కొన్ని బాధ్యతలు తీరిం తర్వాత మేమిద్దరం పెళ్ళి చేసుకోవాలని మా ఆలోచన కానీ అమ్మకు అయిష్టంగా వుండేది. "ఉద్యోగం వుంది కట్నం యివ్వ గల్గుతాం... నీకేంటే తక్కువ? చూసి చూసి యిలాంటి మురికి కూపంలో పడతానంటావు?" అని అరిచేది.

"మనసు ముఖ్యం" ఎంతో మంచి వ్యక్తి సారంగపాణి అతన్ని తక్కువ చేసి మాట్లాడకమ్మా" నీకేంటి బాధ చెప్ప... నువ్వు కోరుకున్నట్టుగా మన కులమే అతనిది. పేదవాడు. బాధ్యతలున్నాయనే గదా నీ బాధ. ఫర్వాలేదులే... నాకు ఓపిక, అర్థం చేసుకునే మనసు వున్నాయి. మా మధ్య ఏ గొడవలు రావు... సరేనా..."? తల్లి తరచుగా యిలా అనటం తను యిదే తీరులో జవాబు చెప్పటం అలవాటుగా అయింది.

అతనికి హాబీ ఒక్కటే ఫోటోలు తీయటం అది చాలా "కాస్ట్లీ హాబీ" నాలాంటి వాడికి అనే వాడు. పొదుపు చేసి చేసి తనకు నచ్చిన కెమెరా కొనుక్కున్నాడు' నా ప్రాణం నాలో లేదు దీనిలో వుంది' అనే వాడు తను నవ్వేది.

తనే అతనికి మోడల్... కెమెరా చేతిలో వుండడంతో రీల్ అయిపోవడమే ఆలస్యం... వెంట వెంట తెచ్చివేసే వారు. ఫోటోలు ఆల్బమ్స్‌లో నిండిపోతున్నాయి. అతని ధ్యేయం ఒక్కటే. తను లాంటి వారికి ఎవరో సహాయం చేస్తారన్న ఆశ లేదు. స్వశక్తితో మద్రాసులో ఫిల్మ్ యిండస్ట్రీలో కెమెరా మెన్‌గా స్థిరపడి పోవాలన్న కోరిక.

అతని కోరిక తప్పక తీరుతుంది అని తనకు బలంగా అనిపించేది. అతనికి ఏ మాత్రం నమ్మకం వుండేది కాదు. రక రకాల ఫోటోలు తీసి మద్రాసులో ఎవరెవరికో పంపేవాడు.

కొన్నాళ్ళకు అతనికి ఎంతో ఆశ్చర్యం తనకు చాలా సంతోషం కల్గించేలా అతని కోరిక ఫలించింది. మద్రాసు రమ్మనమని పిలుపు. ఆ రోజు అతని పాదాలు భూమి మీద నిలవ లేనట్లుగా అయ్యాయి. తనను ఎన్నోసార్లు దగ్గరకు తీసుకున్నాడు. ముఖంపై ఎన్నోసార్లు ముద్దుల వర్షం కురిపించాడు. తనను ఉక్కిరి బిక్కిరి చేశాడు.

"నువ్వు నా దేవతవు" అన్నాడు.

'నీలాంటి వ్యక్తి నా జీవితాంతం తోడు వుంటే నాకేం కావాలి యింకా"


"డియర్ మనకో యిల్లు. ఒక్క బాబు చాలు"

"బాగా సంపాదించాలి" మంచి పేరు తెచ్చుకోవాలి" అనే వాడు" యిది వరకు ఎన్నోసార్లు.


"పేరు అదే వస్తుంది వచ్చినట్టు. డబ్బు విషయంలో ఖచ్చితంగా వుండాలి" అన్నాడు ఆ క్షణం.

అతను ఏది చెప్పినా నవ్వుతూ వినేది. కొన్ని నచ్చకున్నా ఆ క్షణంలో అతని మనసు బాధపెట్ట కూడదని ఆ విషయంలో ఎప్పుడో మాట్లాడాలను కుంది.

అతను మద్రాసు వెళ్ళిపోయాడు. ఏకంగా ఆరు నెలలు అక్కడే వుండి పోయాడు. మొదటి నెలలో తనకు ఉత్తరాల పరంపర రెండో నెల నుండి కాస్త తగ్గుముఖం పట్టాయి. అతనికి నెల రోజులు ఒక రోజులా గడిచిపోయిందట. తనకు ఒక రోజు సంవత్సరంలా గడుస్తుంది. అతను లెటర్స్ వ్రాయడం తగ్గిస్తే కోపంతో అలుకతో తనూ వ్రాయటం మానుకుంది. అతను వస్తున్నట్టుగా లెటర్ వచ్చింది. తను ఉప్పొంగి పోయింది" అతను వచ్చాడు తెల్లగా కాస్త బొద్దుగా అయ్యాడు. చాలా చలాకీగా వున్నాడు. తనను దగ్గరకు తీసుకుంటూ



హిమబిందు




డమకున్న ఊహ ఊహగానే మిగిలిపోయింది. అతని మాటలు ముక్తసరిగా అన్పించాయి. అతను రేపే వెళ్తాడని తెలిసి నిలదీసింది.

"నన్ను పెళ్ళెప్పుడు" అని

"నన్ను కాస్త సెటప్ కానీ" అన్నాడు నుదురు చిట్లించి కళ్ళలో నీళ్ల నిలిచాయి తనకు.

మరో గంట తర్వాత తెలిసింది. యింకో నెల తర్వాత ఫ్యామిలీని తీసి కెళ్తాడని అతను వెళ్ళిపోయాడు. వెళ్ళే ముందు అన్నాడు చాటుగా.

"నువ్వు బాగా లేదు. గొడవల్లో వున్నాను నీతో ఎక్కువగా మాట్లాడలేకపోయాను" ఏంటో పాడి పాడి పలుకులు"

దగ్గరకు తీసుకుంటాడని ఎదురు చూసి నిరాశ చెంది మళ్ళీ అవకాశం రాదేమో అన్నంత తొందరగా అతని నడుం చుట్టూ చేతులు బిగించి అతనికి దగ్గరగా జరిగింది.

"అవునూ మన ఆల్బమ్స్ యివ్వవా? అక్కడ చూపించాలి"

"నా ఫొటోలా" ఛీ వద్దు" అంది సిగ్గుగా.

"కావాలి" యివ్వు "ప్లీజ్" అంటూ అతని నడుం చుట్టూ వున్న తన చేతుల్ని మృదువుగా తొలగించాడు. ఆల్బమ్స్ యిచ్చింది. వెళ్తూ వెళ్తూ బుగ్గను మని వేళ్ళతో లాగి వెళ్ళిపోయాడు.

ఆ మాత్రానికే ఈస్ట్‌మన్ కలర్ కలలు కంది. అతను ఎవరినో పంపి ఫ్యామిలీని తీసికెళ్ళాడు. తను మరితను...? యిదే ఆలోచన రోజులు... నెలలు...

ఏ లెటరో లేని వెడ్డింగ్ మరో రెండు సంవత్సరాల తర్వాత తన గుండె పగిలిపోయింది. తన గుండెలో ప్రతిష్టించుకున్న అతని రూపం ముక్కలు అయిపోయింది.

తల్లి తిట్ల వర్షం... ఫ్రెండ్స్ - బంధువుల సానుభూతి... తను లేని ధైర్యం తెచ్చుకుంది. అలా సంవత్సరం పుండ గలిగింది. అతనితో చాలా దగ్గరి సంబంధం వున్నదని పుకారు లేవదీశారు. అది పాకిపోయి దాదాపుగా ప్రతి యింట్లో తెలిసిపోయింది. తల్లి ఎంతగా సంబంధాలు చూస్తున్నా ఈ వంకతో తప్పిపో సాగాయి. తల్లి తనతో మాట్లాడటం మానేసింది.

కన్నీళ్ళు... వేదన ఈ రెండే తన జీవితం అయిపోయాయి. తనకు పెళ్ళి లేకుండా కాకుండా యిలా ఒంటరిగా మిగిలిపోయింది. తల్లి మనో వ్యాధితో చనిపోయింది.

తను నడి వయసుకు వచ్చేసింది. అతనికి యిద్దరు పిల్లలట. ప్రముఖ డైరెక్టర్ కూతురట అతని భార్య. అతన్ని చూడాలని మాత్రం తరచుగా అన్పిస్తుండేది. ఆగలేక ఆపుకోలేక... యిదిగో యిప్పుడే ప్రయాణం... అతననుకున్నట్లుగానే పేరు డబ్బు బాగా సంపాదించాడు. అతని ఫోటోగ్రఫీ అంటే జనానికి అపరిమితమైన యిష్టం... అతని ఫోటోగ్రఫీ వున్న పిక్చర్స్ అన్ని ఫుల్ సక్సెస్ అవుతున్నాయి.

'అంత గొప్ప వ్యక్తికి యింకా నేను గుర్తుంటానా? నో... వుండను నన్ను చూసి ఏమంటాడో కనీసం గుర్తు పడతాడా? ఏమో? అతనికంటే పదేళ్ళు పెద్ద వయసున్న దానిలా కన్పించటం లేదూ తను. అతని కంటే సుఖం, సంతోషం తనకు...? నవ్వు వచ్చింది కన్నీళ్ల మధ్య.

## ఇది నిజం

మాటకున్న శక్తి మనిషికి లేదు. మనిషి కంటే కూడా మాట శక్తివంతమైనది. సగటున మనిషి రోజుకు రెండు గంటలు మాట్లాడితే, జీవిత కాలంలో అయిదు సంవత్సరాల కాలం అవుతుంది. ఈ లెక్కన మనిషి అయిదు సంవత్సరాలు జీవితంలో మాట్లాడుతాడు. దీనినే అక్షర రూపంలో పెడితే 400 పేజీలు గల పుస్తకాలు 2,000 భాగాలుగా వెలువరించ వచ్చునట.

—"డి. భరణీచంద్రశేఖర్"
కర్నూలు

అతన్ని కలిసింది. యిల్లు అతను అతను భార్యా పిల్లలు అంతా క్లోజ్‌గా వున్నారు. అతని కష్టాలు బాధ్యతలు ఎప్పుడో తీరి వుంటాయి. ఒక ఫ్రెండ్‌గా అతి మామూలుగా ఏమీ జరగనట్టు రోజూ వచ్చే వ్యక్తితో మాట్లాడుతున్నట్టు మాట్లాడుతుంటే నిర్ఘాంతపోయింది.

"ఏంటో ఈ జీవితాలు" మనం ఒకటి అనుకుంటే ఒకటి జరుగుతుంటాయి" అన్నాడు కాని నవ్వు తెచ్చుకుంటూ" పావు గంట తర్వాత "యిల్లు చూపిస్తాను" అన్నాడు బహుశా తన చూపులు అతన్ని నిలదీయడంతోనేమో?

లేచింది అతని వెంటపడిచింది. అంతా గొప్పగా వుంది. ప్రతి గజానికి కొన్ని వందల ఖర్చు కన్పిస్తుంది. ఒక రూమ్‌లో ఆగిపోయింది. చాలా కెమెరాలు... ఏవేవో పరికరాలు వున్నాయి.

కెమెరా ధరలు చెబుతున్నాడు అతను... తన్నేదని విన సాగింది. తనలో పొందుతున్న ఈ ఆవేశం... కోపం చల్లారేదెలా? ఎలా? అతను తనను ఎలా చూస్తున్నాడు? ఓహో...

'వన్ మినిట్" అంటూ అతను వెళ్ళబోతూ

"సీలా... ఆవిడ ఒట్టి అనుమానపు మనిషి... నసిగాడు.

"నేను త్వరగా వెళ్ళిపోవాలి అంతేనా... ఓ.కే. ష్యూర్..." అతనిలో చలనం వచ్చినట్టు ముఖం కళకళ లాడింది. అతను గుమ్మం దాటాడు... తనేం" చేస్తుందో తనకే తెలియదు. కెమెరాలు తన చేతుల్లో బంతుల్లా అయ్యాయి. పరికరాలన్ని విసిరి కసిరి కొట్టింది. గోడలకున్న సీనరీలు ముక్కలు అయ్యాయి. అందంగా అమర్చిన గాజు కుండీలు భళ్ళున బద్దలు అయ్యాయి.

"సీలా ఏయ్ ఏమిటిది... ఆ కెమెరా చాలా ఖరీదు..." ప్లీజ్... ప్లీజ్... అని దగ్గరకు రాబోతుంటే 'ఆగు' అని అపరకాళిలా అరిచి తన బలాన్నంతా ఉపయోగించి నేలకేసి తనకు అలసట వచ్చే దాకా కొట్టింది. అతను చలనం లేనట్లుగా అయ్యాడు... ఆగిపోయింది తను... అతని దగ్గరికి మెల్లగా వచ్చి అతని చెంపలపై ఈడ్చి ఈడ్చి కొట్టింది. ఆశ్చర్యపోయిందిలో తను" తను కేవలం అతన్ని చూడాలని మాత్రమే వచ్చింది. కానీ... కానీ" తన మనసులో యింత కసి, ఆవేశం వున్నాయని... వున్నా అవి యిలా బయటకు వస్తాయని అనుకోలేదు'... గుమ్మంలో సారంగ పాణి భార్య నిల్చుని వుంది. విస్తుపోతూ...

"ఫ్రెండ్‌గా అతనికో కానుక యివ్వాలని వచ్చాను. యిదిగో యిదే" అంటూ మరోసారి అతని చెంప ఛెళ్ళుమన్పించి విస విస వారిద్దర్నీ దాటుకుంటూ... ఆ కాంపౌండు దాటుకుంటూ గుడ్‌బై" అనుకుంటూ రోడ్డు మీదికి వచ్చేసింది సునీత—

•